మంత్రి లక్ష్మణ్ కుమార్ శైలే వేరు

- మాట తప్పం మడమ తిప్పం | మంత్రి అడ్లూరి నైజం
- గతంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఆలయ పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచిన మంత్రి తాజాగా రూ. 8100 నుండి రూ. 30 వేలకు జీతం దేవస్థానం సిబ్బంది హర్షం వ్యక్తం మంత్రి అడ్లూరి కి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు

ధర్మపురి జులై 14(వుదయం ప్రతినిధి): మాట ఇస్తే ఆ పని ఇక పూర్తయినట్లే. మంత్రి లక్ష్మణ్ కుమార్ శైలే వేరు అం టూ దేవస్థానం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.గతంలోనే ఔట్సోర్సింగ్ ఉద్యో గులకు ,ఆలయ స్వీపర్లకు వేతనాలు పెంచి మంత్రి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు.తాజాగా మరోసారి తమ జీతాల పెంపుపై ఉన్న సుదీర్ఘ నిరీక్షణకు తెరదించడం పట్ల సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దేవస్థానం సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గత 2015వ సం వత్సరం నుండి వీరు నెలకు కేవలం రూ.8,100 స్వల్ప వేతనంతో విధులు నిర్వహించేవా రు.జీవన వ్యయం పెరి గిన నేప థ్యంలో,ఏడాది క్రితం వీరి వేతనా న్ని రూ .20,000లకు పెంచారు.

తాజాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ ప్రత్యేక చొరవ చూపడం తో,ప్రస్తుతం మరో రూ.10,000 పెంచుతూ నిర్ణయం తీసుకున్నా రు.దీంతో వీరి నెలవారీ వేతనం రూ. 30,000లకు చేరింది.గతం లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల, పారిశు ధ్య కార్మికుల వేతనాలు పెంచి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇప్పుడు తమకు కూడా భారీగా జీతాన్ని పెంచడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సంపూర్ణ సహ కారం అందించిన దేవస్థానం కార్యనిర్వా హణాధికారి సంకటా ల.శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి చూపిన ఉదార త తమ కుటుంబాల్లో ఆర్థిక భరో సాని నింపిందని కొనియా డారు.ఈ కార్యక్రమంలో నేరళ్ళ మోహ నాచార్య,నంబి అరుణ్ కుమార్, చక్రపాణి కిరణ్ కుమార్, సముద్రా ల వంశీ,సముద్రాల సంతోష్, చిలక ముక్కు ప్రదీప్, బొజ్జా రాజా గోపాల్ శర్మ,చిలక

సీడీఎంఏకు మున్సిపాలిటీల సమస్యలపై వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

కోహీర్, జులై 14: (వుదయం ప్రతినిధి)

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగమించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె. మాణిక్‌రావు చొరవ తీసు కున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీడీఎంఏ (CDMA) కార్యాలయంలో అధికారులను కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశా రు. ఎమ్మెల్యేతో పాటు ఈ సమావేశంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రధా నంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు:కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరత: కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని ఎమ్మెల్యే వివ రించారు. సిబ్బంది కొరత వల్ల స్థానిక పరిపాలన, పారిశుధ్య పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి & నిధులు: గత ప్రభుత్వంలో జహీ రాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన టీయూఎఫ్ఐడీసీ (TUFIDC) నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విలీనమైన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల వంటి మౌలిక వసతుల కల్పనకు ప్ర త్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహక రించాలని కోరారు.ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి త్వరితగ తిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ధర్మపురి పోలీసుల అద్భుత పనితీరు జిల్లా ఎస్పీ అభినంద నలు

24 గంటల్లో కేసు ఛేదించారు..
ఒడిశా వెళ్ళి దొంగను పట్టారు..
కర్తవ్య నిర్వహణలో ధర్మపురి సిబ్బందికి ప్రశంసా పత్రాలు

ధర్మపురి,జూలై14(వుదయం ప్రతినిధి): విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ధర్మపురి పోలీస్ స్టేషన్ సిబ్బందికి జిల్లాఎస్పీ అశోక్ కుమార్,డీ ఎస్పీ కె.పురుషోత్తం రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశా రు. జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి ఈ పురస్కా రాలు లభించాయి. మాదకద్రవ్యా ల నిర్మూలన లక్ష్యంగా ధర్మపురి లో సుమారు వెయ్యి మంది విద్యార్థులతో విస్తృ త స్థాయిలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వ హించినందుకు గాను ధర్మపురి సీఐ ఎ.రాం నర్సింహారెడ్డిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.ధర్మపురి పరి ధిలో జరిగిన ఒక దొంగతనం కేసు ను అత్యంత

చాకచక్యంగా 24 గంటల వ్యవధిలోనే ఛేదించి, దొం గిలించబడిన సొత్తును రికవరీ చేయడంతో పాటు నిందితులను పట్టుకున్నందుకు గాను ఎస్సై జి. మహేష్, సిబ్బంది ఎ.సంజీవ్, ఎం.డి. ఆరిఫ్‌లను ఎస్పీ అభినం దించారు.మరో కేసులో అంతర్ రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన నిందితుడిని పట్టుకునేందుకు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి, అక్కడ స్థానిక పోలీసులతో సమన్వ యం చేసుకుంటూ నిందితుడిని విజ యవంతంగా అదుపులోకి తీసు కువచ్చినందుకు ధర్మపురి ఎస్సై 2 ఎం.రవీందర్, సిబ్బంది కె. కిర ణ్, పి. రణధీర్‌లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రత ల పరిరక్షణతో పాటు యువతను చైతన్య పరిచే కార్యక్రమాల్లో పోలీ సులు చురుగ్గా పాల్గొనడం సంతో షకరమని పేర్కొన్నారు.డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి లభించే ఇలాంటి గుర్తింపులు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచిం చారు.

అంకె అప్పారావుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మధిర, జూలై,14, వుదయం ప్రతినిధి: మధిర మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంకె సంధ్యా రాణి భర్త అంకె అప్పారావు అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని ఈరోజు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్ర తినిధి కర్నాటి రామారావు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ, అప్పారా వు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిం చారు. ఈ సందర్భంగా అంకె అప్పారా వు తో అనుబంధం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పల్లెపోగు సత్యానందం, మీనుగు వెంకటేశ్వర్లు, మీనుగు చైతన్య, కంభంపాటి రవి, పుట్ట పుల్లారావు, అంకె లక్ష్మణ్ తదితరులు పాల్గొని అంకె అప్పా రావుకు నివాళులర్పించారు.

ప్రపంచంలోనే మొట్టమొదటి 'వారానికి ఒకసారి తీసుకునే' బేసల్ ఇన్సులిన్‌ను విడుదల చేసిన నోవో నార్డిస్క్ ఇండియా

- ప్రతిరోజూ ఇచ్చే ఇంజెక్షన్ నుండి వారానికి ఒక్కసారికి మార్చడం ద్వారా, మధుమేహ సంరక్షణలో
- నోవో నార్డిస్క్ సౌలభ్యం విషయంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది.
- మధుమేహ చికిత్సలో1 ప్రపంచ స్థాయి ఆవిష్కరణ మొట్టమొదటి మరియు ఏకైక వారానికి ఒకసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్
- ప్రపంచవ్యాప్తంగా సౌలభ్యం మరియు కచ్చితత్వానికి పేరుగాంచిన నోవో నార్డిస్క్ ఫ్లెక్స్ టచ్ (FlexTouch®) పరికరం ద్వారా అందించబడుతుంది.

13 జూలై 2026, న్యూఢిల్లీ: టైప్ 1 లేదా టైప్ 2 మధుమేహం ఉన్న పెద్దల కోసం, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా వారానికి ఒకసారి తీసుకునే 'బేసల్ ఇన్సులిన్' అయిన అవిక్లి® (ఇన్సులిన్ ఐకోడెక్)ను భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు నోవో నార్డిస్క్ ఇండియా ఈ అవిక్లి®, మధుమేహ రోగుల ఇన్సులిన్ చికిత్సా విధానాన్ని సమూలంగా మా ర్చనుంది; ఇది రోజువారీ ఇంజెక్షన్ విధానం నుండి వారానికి ఒకసారి తీసుకునే ఇంజెక్షన్‌గా మారుతుంది, తద్వారా ఏడాదికి అవసరమైన ఇంజెక్ష న్ల సంఖ్యను 365 నుండి కేవలం 52కి తగ్గిస్తుంది. ఇది కేవలం ఒక క్రమమైన నవీకరణ కాదు — ఇది ప్రజల జీవితా లలో ఇన్సులిన్ ఎలా ఇమిడిపోతుందనే దానిపై ఒక సమూలమైన పునఃకల్పన. ONWARDS1 క్లినికల్ ప్రోగ్రామ్‌లో, రోజుకు ఒకసారి తీసుకునే గ్లార్జిన్ U100తో పోలిస్తే అవిక్లి® మెరుగైన HbA1c తగ్గింపును మరియు 'టైమ్ ఇన్ రేంజ్' ఫలితాలను సాధించింది. టైప్ 2 మధుమేహం ఉన్నవారిలో ఎక్కువ మంది హైపోగ్లైసీమియా లేకుండా HbA1c స్థాయిని 7% కంటే తక్కువకు చేరుకున్నారు. HbA1c కి అంతకంతకూ ముఖ్యమైన అనుబంధం గా మారుతున్న 'టైమ్ ఇన్ రేంజ్' కూడా అవిక్లి® తో గణనీయంగా పెరిగింది, దీనివల్ల రోగులకు రోజంతా మెరుగైన నియంత్రణ లభించింది.2

నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరె క్టర్ విక్రాంత్ శ్రోత్రియ ఇలా అన్నారు: "భారతదేశంలో మధుమేహ చికిత్సకు సంబంధించి 'అవిక్లి' (అవిక్లి®) ఆవి ష్కరణ ఒక కీలక ఘట్టంఒక శతాబ్దా నికి పైగా, నోవో నార్డిస్క్ ఒకే లక్ష్యాన్ని అనుసరిస్తోంది: రోగులకు ఇన్సులిన్ చికిత్సను మరింత సరళంగా, సురక్షి తంగా మరియు సులభంగా అందు బాటులో ఉండేలా చేయడం. వారానికి ఒకసారి మందును అందించే విధానం మా రంగంలో చాలా కాలంగా ఒక ఆశయంగా ఉంటూ వస్తోంది. ఈ రోజు, ఇది భారతదేశానికి ఒక వాస్తవం. ఇన్సులిన్ వాడకాన్ని ప్రారం భించడంలో ఉన్న మానసిక మరియు శారీరక అడ్డంకులను అవిక్లి® తగ్గిస్తుం దని, తద్వారా మరింత ఎక్కువ మంది మెరుగైన నియంత్రణను మరియు మెరుగైన జీవన నాణ్యతను సాధించ డంలో సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము.

న్యూఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పి టల్స్‌కు చెందిన అపోలో సెంటర్ ఫర్ ఒబెసిటీ, డయాబెటిస్ & ఎండోక్రినా లజీ (ACODE) సీనియర్ కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ మరియు డయాబె టాలజిస్ట్ డాక్టర్ ఎస్.కె. వాంగ్నూ ఇలా అన్నారు: ''చాలా మంది రోగులకు మధుమేహ నిర్వహణలో ఇన్సులిన్ ప్రధానమైనదిగా ఉన్నప్పటికీ, దానిని ప్రారంభించడంలో ఆలస్యం మరియు సరిగ్గా పాటించకపోవడం అనేవి వైద్య రంగంలో ఫలితాలను నిరంతరం దెబ్బ తీస్తున్నాయి. చికిత్సా అనుభవాన్ని అర్థ వంతంగా సులభతరం చేసే ఆవిష్కరణ లు రోగి ప్రవర్తనను మార్చగల సామర్థ్యా న్ని కలిగి ఉంటాయి. వారానికి ఒకసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్, ఇన్సులిన్ వాడకం ప్రారంభించడం గురించిన ఆందోళనను తగ్గించి, సకాలంలో చికిత్స గురించి వైద్యులు మరింత ఫల వంతమైన సంభాషణలు జరపడానికి సహాయపడుతుంది.''

భారతదేశంలో మధుమేహ పరిస్థితి: పరిష్కారాల కోసం తక్షణ పిలుపు

- ప్రపంచవ్యాప్త మధుమేహ మహమ్మా రికి భారతదేశం కేంద్ర బిందువుగా ఉంది. ఈ సమస్య యొక్క తీవ్రత, మరియు దానిని నిర్వహించడంలో ఉన్న అడ్డంకుల కారణంగా, అవిక్లి® రాక సకాలంలో జరిగింది.
- భారతదేశంలో 101 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో జీవిస్తు న్నారు ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక భారాలలో ఒకటి.3 - 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళల్లో 17.8% మంది అధిక రక్త చక్కెర స్థాయిలను కలిగి ఉన్నారు లేదా మందులు వాడు తున్నారు - NFHS5 (201921) సమయంలో ఇది 13.5%గా ఉండేది.
- భారతదేశంలో ఇన్సులిన్ చికిత్సను ప్రారంభించడంలో సగటున 7-9 ఏళ్ల జాప్యం జరుగుతోంది; దీనికి ఇంజెక్షన్ల పట్ల భయం, నొప్పి కలుగుతుందనే ఆందోళన మరియు ఖర్చుకు సంబం ధించిన సందేహాలు ప్రధాన కారణాలు. భారతదేశంలో ఇన్సులిన్ చికిత్సకు ఉన్న అడ్డంకులు రోగి మరియు వైద్యుడు ఇద్దరి దృక్కోణాలలోనూ విస్తరించి ఉన్నాయి:
- రోగి వైపు: ఇంజెక్షన్ల పట్ల భయం, ఊహించిన నొప్పి, ఖర్చు పట్ల సున్నిత త్వం, చికిత్స సంక్లిష్టత
- వైద్యుని వైపు: దుష్ప్రభావాల (హైపోగ్లై సీమియా, బరువు పెరగడం) ప్రమాదం, సంక్లిష్టమైన మోతాదుల క్రమపద్ధతులు, మరియు రోగి చికిత్సను సరిగ్గా పాటించ డంపై ఆందోళనలు.

టైప్ 2 డయాబెటిస్ ముదిరే కొద్దీ, ఇన్సు లిన్ థెరపీ వైద్యపరంగా తప్పనిసరి అవుతుంది — అయినప్పటికీ, ప్రతి రోజూ ఇంజెక్షన్లు తీసుకోవాలనే భారం ఒక రకమైన వ్యతిరేకతను సృష్టిస్తుంది. అవిక్లి ® ఈ వ్యతిరేకతను నేరుగా పరిష్కరిస్తుంది. వారానికి ఒకసారి డోసింగ్, ధృఢమైన వైద్య ఆధారాలు, నోవో నార్డిస్క్ ఫ్లెక్స్‌టచ్® డివైస్ సౌల భ్యంతో, ఇన్సులిన్ పట్ల ఉన్న చర్చను — దానిని తప్పించుకోవడం నుండి దానిపై నమ్మకం పెంచుకోవడం వైపు — మార్చే సామర్థ్యం అవిక్లి ®కి ఉంది

బి, ఆర్, ఎస్,కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా సూచన

- సర్ కార్యక్రమంపై ప్రతి ఒకరు బాధ్యతతో పని చెయ్యాలి

జులై 14 (వుదయం ప్రతినిధి): సర్ కార్యక్రమంపై బి, ఎల్, ఓల్ లతో పాటు బి, ఆర్, ఎస్ నాయకులు సైతం పనిచేయాలని *అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పిలు పునిచ్చారు.ఈ నెల 24తో ప్రక్రియ ముగియనుండడంతో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అందరికి ఫార్మ్స్ అందాయలేదా..అందకపోతే సంబంధిత అధికారితో మాట్లాడి ఫార్మ్స్ అందేవిధంగా చూడాలని... ఫార్మ్స్ అందిన వారు తప్పులు లేకుండా నింపారా లేదా..ఒకవేళ నింపకపోతే వారికి సహాయం చేయాలని.నింపిన ఫార్ములాను జాగ్రత్తగా ఆన్లైన్ చేశారా

లేదా ఆరాతీయ్యాలని,మాజీ మండల అధ్యక్షులు,సర్పంచ్లు,మాజీ ప్రజా ప్రతి నిధులు,మండల నాయకులు వ్యక్తిగత బాధ్యతగా భావించాలని.అర్హులైన ఒక్క ఓటర్కు అన్యాయం జరగకుండా చూడాలని.ఎక్కడైనా ఇబ్బందికర పరి స్థితి నెలకొంటే వెంటనే సమాచారం ఇవ్వాలని.ప్రజల ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యతని తెలిపారు.

హింసాత్మక వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలి

మునగాల, జూలై 14 (వుదయం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించే లా ఉన్నాయని ఆరోపిస్తూ, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)2023 కింద ఆయనపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు తొగరు రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం మునగాల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ రత్నంకు రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తొగరు రమేష్ మాట్లా డుతూ, జూలై 11న హైదరాబాద్‌లో జరిగిన అధికారిక మీడియా సమా వేశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య లు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరో పించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితుల పై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రతిపక్ష నాయకులు, రైతుల గురించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవని, హింసను ప్రేరేపించే స్వభావం కలిగినవని విమ ర్శించారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని, రాష్ట్ర హోంశాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహి స్తున్న ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తొగరు సీతారాములు, దొంగరి శ్రీను, సోంపగు సైదులు, గడ్డం లింగయ్య, గణపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు రామాచారి, గౌని శ్రీనివాస్ యాదవ్, జితేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

లైట్ తీసుకుంటే... ఓటు గాల్లోకే!

'SIR-2026' ఎన్యూమరేషన్ ఫారం నింపడం తప్పనిసరి నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుంచి పేరు గల్లంతు
రాజాపేట తండాలో ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ శ్రీదేవి

చండూరు -మర్రిగూడ, జూలై 14 (వుదయం):

ఓటరు జాబితాలో మీ పేరు భద్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 'SIR2026' ఎన్యూమరేషన్ ఫారం నింపి ఇవ్వాల్సిందేనని, లేదంటే ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందని ఆర్డీఓ శ్రీదేవి స్పష్టం చేశారు. మర్రిగూడ మండలం రాజాపేట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 253వ నంబర్ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. అక్కడ జరుగుతున్న SIR2026 ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ విధానాన్ని, బీఎల్ఓ (BLO) యాప్‌లలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీదేవి మాట్లాడుతూ ఓటర్లకు కీలక సూచనలు చేశారు. "మాకు ఓటర్ ఐడీ ఉంది.. గత ఎన్నికల్లో ఓటు వేశాం.. మా కేమవుతుంది అని అస్సలు లైట్ తీసుకో కండి.ప్రతి ఒక్క ఇంటికి బీఎల్ఓలు వచ్చి ఎన్యూమరేషన్ ఫారం ఇస్తారు. ఓటర్లు దానిని పూర్తిగా నింపి తిరిగి బీఎల్ఓలకు ఇస్తేనే ఓటరు జాబితాలో పేరు కొనసా గుతుంది. లేనిపక్షంలో మీ పేరు లిస్టు నుంచి మిస్ అయినట్టే."ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ ఫారాలను పూర్తి చేసి స్థానిక బీఎల్ఓలకు అందించాలని ఆమె కోరారు. ఇంటింటి సర్వే ద్వారా సేకరిం చిన వివరాలను ఎప్పటికప్పుడు బీఎల్ఓ యాప్‌లో ఆన్‌లైన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మర్రి గూడ తహశీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (RI), బీఎల్ఓ పద్మ, బీఎల్ఏలు, గ్రామ సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ సేకరణ వేగవంతం చేయాలి

సూర్యాపేట, జూలై 14; వుదయం ప్రతినిధి: జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధి కారులను ఆదేశించారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 27వ వార్డులో కొనసాగుతున్న సర్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓట ర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.ప్రతిరోజు 2,500 ఫారాల లక్ష్యంఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజు కనీసం 2,500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్ర క్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. "ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలి. ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదు. బీఎ ల్ఓలు ఇంటింటికి తిరిగి ఫారాలను నింపించాలి ఓటర్ల సంతకాలను క్షుణ్ణం గా పరిశీలించాలి ఓటర్ల మ్యాపింగ్ ను కచ్చితంగా, తప్పులు లేకుండా చేయాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుం డా పారదర్శకంగా ఎన్యుమరేషన్ ప్రక్రి యను పూర్తి చేయాలని కలెక్టర్ అధికా రులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ రావు, తహసీల్దార్ సాయి గౌడ్, బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

గొండ్రియాలలో బోరింగ్ పంపుల మరమ్మతులు
సర్పంచ్ లచ్చయ్య....

అనంతగిరి, జూలై 14 వుదయం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేయకుండా ఉన్నసుమారు నాలుగు నుంచి ఐదు బోరింగ్ పంపులను గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య ఆధ్వ ర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నిలిచి పోయిన చేతి పంపులను మరమ్మతు చేసి తిరిగి ప్రజల వినియోగానికి అం దుబాటులోకి తీసుకువస్తున్నారు.ప్ర స్తుతం వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా ఈ మర మ్మతు పనులు చేపట్టినట్లు సర్పంచ్ కలకొండ లచ్చయ్య తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.మరమ్మతు పనులు పూ ర్తయిన అనంతరం గ్రామంలోని అన్ని కాలనీల ప్రజలకు తాగునీరు సక్రమంగా అందుబాటులోకి వస్తుందని, దీంతో నీటి సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ సిబ్బంది, బోరింగ్ మరమ్మతు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి బొట్టూ ఒడిసిపడదాం.. భూగర్భ జలాలను పెంచుదాం!

చండూరు జెడ్పీహెచ్ఎస్‌లో జల్ శక్తి అభియాన్–2026 అవగాహన సదస్సు

చండూరు, జూలై 14 (వుదయం): నేలతల్లి దాహాన్ని తీర్చి, భావితరాలకు జల భద్రతను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం 'జల్ శక్తి అభియాన్-2026' కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS)లో నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమి షనర్ మల్లేశం మాట్లాడుతూ.. ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడు కోవాలన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భంలోకి పంపే ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఒక సామాజిక ఉద్యమంలా చేపట్టాలని కోరారు. అనంతరం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (TPS) కె. అంజయ్య మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మించే ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాల ని సూచించారు. వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అవగా హన సదస్సు ముగిసిన అనంతరం మున్సిపల్ అధికారులు పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న పలు గృహాలను క్షే త్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్ల యజ మానులతో మాట్లాడి, ప్లాన్ ప్రకారం కచ్చితంగా ఇంకుడు గుంతలను ని ర్మించుకోవాలని, లేదంటే నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాములు, వార్డు ఆఫీసర్ బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరెంట్ ప్రమాదంతో జీవితం అంధకారం...

- దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న ఇడమయ్య కుటుంబం

చర్ల, జూలై 14 : (వుదయం ప్రతినిధి)

చర్ల మండల పరిధిలోని బక్కచింతల పాడు గ్రామానికి చెందిన ఇడమయ్య-సుశీల దంపతుల కుటుంబాన్ని విధి చిన్నాభిన్నం చేసింది. ఉపాధి కోసం పాల్వంచ పట్టణానికి సిమెంట్ పనులకు వెళ్లిన ఇడమయ్యకు అనుకోని ప్రమాదం ఎదురైంది. పనిలో భాగంగా ఇనుప ఊచను తీసుకెళ్తుండగా అది విద్యుత్ తీగలను తాకడంతో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు, చేతులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అనంతరం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ప్రస్తుతం ఇంటికే పరిమితమయ్యారు.

ఉండేందుకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో గ్రామస్తులు చిన్న పాక నిర్మించి ఆశ్రయం కల్పించారు. తల్లి లేని చిన్నారిని పెంచుకుంటున్న ఈ కుటుంబంలో ఇప్పుడు ఇడమయ్య పూర్తిగా మంచానికే పరిమితం కావడంతో భార్య సుశీలే ఆయనకు అన్నీ తానై సేవలందిస్తూ, మరోవైపు కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తోంది. భర్తకు చేతులు సహకరించకపోవడంతో చిన్నపిల్లాడిని చూసుకున్నట్లు కంటికి రెప్పలా చూసుకుంటూ జీవనం సాగిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఈ దయనీయ పరిస్థితిని తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ సభ్యులు, పలువురు దాతల సహకారంతో సుమారు రూ.20 వేల విలువైన నిత్యావసర సరుకులు, ఒక క్వింటాల్ బియ్యం, కూరగాయలు, దుస్తులను కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన మానవత్వం ఉందని, మరిన్ని దాతలు ముందుకు వచ్చి ఇడమయ్య కుటుంబానికి ఆర్థిక, నిత్యావసర సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఇడమయ్యకు వికలాంగుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ ఇప్పటివరకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక చొరవ తీసుకుని వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించడంతో పాటు కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా నిలవాలని వారు వేడుకుంటున్నారు.మన చిన్న సహాయం ఒక కుటుంబానికి కొత్త ఆశను ఇవ్వగలదు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి ఇడమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు."

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ కార్యదర్శి శివరాజు కిషోర్, ఉపాధ్యక్షులు ఇరసవడ్ల రాము, మీసాల శ్రీను, మీడియా ఇన్‌చార్జి బొబ్బిపాటి కిరణ్, గోరక్ష విభాగం తోలపల్లి వంశీ, భజరంగ్ దళ్ నాయకులు చెరుకూరి శ్రీకర్, గాధంశెట్టి దీపు, దాతలు మైనేని పద్మజ, గంజి వెంకట్రావు చింతలపూడి అశోక్, ఆశపు సాయి, పెద్దాడ సాయి, ముత్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్‌శిప్—ఉద్యోగ మేళా విజయవంతం.. 340 మందికి ఉపాధి

నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన అప్రెంటిస్‌శిప్-ఉద్యోగ మేళా విజయవంతమై 340 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారు.కళాశాల ప్రధానాచార్యులు ఎ. ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. దస్రు నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉద్యోగ రంగంలో త్వరగా స్థిరపడాలంటే అప్రెంటిస్‌శిప్ పూర్తి చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఉద్యోగ మేళాలు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉత్తమ వేదికలుగా నిలుస్తాయని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇంటర్మీడియట్ విద్యామండలి ఉద్యోగ మేళాల సమన్వయకర్త నందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల్లో వృత్తి విద్య పూర్తి చేసిన విద్యార్థులందరూ ఇలాంటి మేళాల ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణి, యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి డి. సురేష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ ఉద్యోగ మేళాలో 25 సంస్థలకు చెందిన ప్రతినిధులు సుమారు 500 మంది విద్యార్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించగా, అందులో 340 మంది విద్యార్థులు ఎంపికై ఉద్యోగ అవకాశాలు పొందారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. వివిధ కళాశాలల ప్రధానాచార్యులు,

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మధిర జూలై 14, వుదయం ప్రతినిధి:

మధిర పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద మరియు మధ్యతర గతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందేలా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్,కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, కోట డేవిడ్, సకిరేకంటి గోవింద్, మోదుగు బాబు, సజ్జా ప్రసాద్, సాలిక సురేష్,రంజిత్ సాహు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం

సూర్యాపేట జూలై 14; వుదయం ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం మాస కళ్యాణం ను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రక్తంగా మాంగల్య దారణతో కళ్యాణ తంతు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమ అశోక్,భక్తులు ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను విరమించాలి: సీఐటీయూ

సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ రంగ ప్రైవేటీకరణ విధానాలను వెంటనే విరమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు.మంగళవారం విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను నల్లగొండ ఎస్ఈ కార్యాలయం, విద్యుత్ స్టోర్లలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ, 2003 విద్యుత్ చట్టం ద్వారా ప్రారంభమైన ప్రైవేటీకరణ ప్రక్రియను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరింత వేగవంతం చేస్తోందని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుల ద్వారా ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ విద్యుత్ పంపిణీ వ్యవస్థను వినియోగించే అవకాశాలు కల్పిస్తున్నారని, ఇది పూర్తిస్థాయి ప్రైవేటీకరణకు దారితీస్తుందని ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. ఏప్రిల్ 17న ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన చర్చల అనంతరం సమ్మె విరమించినా, 68 రోజులు గడిచినా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని విమర్శించారు.2026 పీఆర్సీని వెంటనే నియమించి, కొత్త వేతన ఒప్పందాన్ని అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంతో ఉద్యోగులు, పెన్షనర్లతో కలిపి సుమారు 70 వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి అన్ని కార్మిక సంఘాలు, ఇంజనీర్లు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని, వినియోగదారులకు కూడా వాస్తవాలు వివరించి ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల యాదయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు జంజిరాల శ్రీనివాస్, సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటించి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి: తపస్

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, పీఆర్సీని ప్రకటించి ఆరు డీఏలు, పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా ధర్నాలో తపస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పీఆర్సీ నివేదికను ఆలస్యం చేయకుండా స్వీకరించి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, భవిష్యత్తులో బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షనర్లకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను కూడా ఆలస్యం చేయకుండా అందించాలని అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సమగ్ర శిక్ష అభియాన్ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, బహుళ విధుల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నమూనా పాఠశాలల '010' పద్ధుపై వెంటనే నిర్ణయం తీసుకోవడంతో పాటు, జీవో 190 అమలును పూర్తి చేసి అప్పీల్ చేసిన వారందరికీ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ అంశంపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గురుకులాలు, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, సేవలో ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ అర్హతలో 40 శాతం మార్కులను ప్రమాణంగా నిర్ణయించాలని, 2008 డీఎస్సీ ఒప్పంద ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని కోరారు.ఆరోగ్య కార్డుల అమలుపై స్పష్టత ఇవ్వకుండానే వేతనాల నుంచి వాటా కోత విధించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కోసం నిధులు విడుదల చేయడంతో పాటు, వార్షిక పదోన్నతులు, బదిలీల క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ పరిష్కారం లభించలేదని, జిల్లా కలెక్టర్‌కు మరోసారి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో తపస్ రాష్ట్ర నాయకులు ఇరుగు శ్రీరామ్, విజయ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, జిల్లా, మండలాల నాయకులు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి ప్రతినిధులు, బీసీటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల ఆరోగ్య బాధ్యత మన అందరిదీ... బెండే స్వరూప లాల్ రాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా . 14 జూలై 2026 .

స్థానిక 25వ వార్డు అంగన్వాడీ స్కూల్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం తల పెట్టిన చిన్న పిల్లలకు నట్టలనివారణ మందులు ఇవ్వడం జరిగింది. చిన్న పిల్లలు మట్టిలో ఆడుతూ వారి వేలి గొర్ల లో అంటుకొని వారికీ తెలియకుండా నోట్లో వేళ్ళు పెట్టుకొని మట్టి లో ఉన్న బాక్టిరియా నోటి నుండి లోనికి పోయి అనేక అనారోగ్య సమస్య లకు గురి అవుతున్నారు. అంగన్వాడీ కేంద్రం లో నులిపురుగులకు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నారు. చిన్న పిల్లలు ఉన్న వాళ్ళు వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో వచ్చి వారు ఇచ్చే మందులు తీసుకోవాలని ఈరోజు ఈ కార్యక్రమం 25వ వార్డులో అంగన్వాడీ స్కూల్ టీచర్ నీలా లలిత స్థానిక కౌన్సిలర్ బేండే స్వరూప లాల్ రాజ్ నాకోటి రాము సాలవేరు ఉపేందర్ పాల్గొన్నారు

ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- హెలిప్యాడ్, సమీక్షా వేదికను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14 (వుదయం ప్రతినిధి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీతమ్మసాగర్, సీతారామ ఎత్తిపోతల (లిఫ్ట్ ఇరిగేషన్) ప్రాజెక్టుల పరిశీలనతో పాటు నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముందుగా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరులో నిర్మిస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అవసరమైన భద్రతా ప్రమాణాలు, బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, రాకపోకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ విలీన ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని, గత సమ్మె సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించడంతో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో TGSRTC స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ (CITU), మధిర డిపో కమిటీ నాయకులు, కార్మికులు ,CITU నాయకులుఉద్యోగులు, శీలం నర్సింహారావు, పడకండి మురళి,మందా సైదులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం అమ్మగారిపల్లి వద్ద నిర్వహించనున్న సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, సమావేశ వేదిక, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలీసు, రెవెన్యూ, నీటిపారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి తమకు అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన, సమీక్ష సమావేశం విజయవంతం అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

ఈ పరిశీలనలో అశ్వాపురం తహసీల్దార్ సూర్యప్రకాష్, నీటిపారుదల శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీఎస్ ఆర్టీసీ విలీన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

మధిర జూలై 14, వుదయం ప్రతినిధి:

టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయు ఆధ్వర్యంలో మధిర డిపో మహాసభ ఈరోజు మధిరలోని బోడేపూడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర డిపో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి జే. పద్మావతి, జిల్లా కార్యదర్శి పిట్టల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు తలపురెడ్డి నర్సిరెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ గుండు హనుమానత రావు ,ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ విలీన ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని, గత సమ్మె సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించడంతో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భారత్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో

- సాయి చైతన్య సంక్షేమ సంఘం వృద్ధాశ్రయంలో ఆర్థిక సాయం

నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జూలై 14

నల్లగొండ పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్డు వైపు ఉన్న సాయి చైతన్య సంక్షేమ వృద్ధాశ్రయంలో ఆర్థిక సహాయం భారత్ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ పైప్లైన్ డిపార్ట్మెంట్ కృష్ణ పట్టణం హైదరాబాద్ వారు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రయంలో వందమంది వృద్ధులకు వీల్ చైర్స్ 5 బెడ్ షీట్లు 10 బెడ్స్ బీపీ షుగర్ చెక్ చేసుకునే మిషిన్లు 4 అందజేశారు గవర్నమెంట్ ప్రాథమిక ఇస్లాంపూర్ పాఠశాలకు 50 లీటర్ల వాటర్ ఫిల్టర్ బొకరించారు ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం ఆర్ వో యు మేనేజర్ అంకం రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడతామని మేము ముందుండి మా వంతుగా సాయం చేస్తామని తెలిపారు ఈరోజు ఆశ్రమంలో 100 మంది వృద్ధులకు పిల్లలకు ఒకరోజు మధ్యాహ్నం బిర్యాని భోజనం కూడా ఏర్పాటు చేశారుపిల్లలతో వృద్ధులతో ఆటలు పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు అని వారు తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వృద్ధాశ్రయం అధ్యక్షులు డాక్టర్ నర్ర గోపాల్ రెడ్డి జి వినోద్ రెడ్డి జే వెంకట్రెడ్డివృద్ధాశ్రయం హెచ్ఎం వెంకట్ భారత్ పెట్రోలియం లిమిటెడ్ మేనేజర్ రామ్ కుమార్మేనేజర్ ఆపరేషన్ అంకంరావు కార్యవర్గ సిబ్బం దిరాజీవ్ పాండు భార్గవ్ ఉదయ్ శ్రీకాంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి సీటు

నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)కు చెందిన విద్యార్థిని కల్లెట్ల సింధు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి గణితశాస్త్ర విభాగంలో సీటు సాధించింది.చండూరు గ్రామానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన సింధు ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశం పొందడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మల్లేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు వెంకట్, గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సుంకరి రాజారామ్‌తో పాటు అధ్యాపకులు ఆమెను అభినందించి, ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భువనగిరి—నమ్మాత్‌పల్లికి కొత్త బస్సు సౌకర్యం

యాదాద్రి భువనగిరి జిల్లా . 14 జూలై 2026.

ఈరోజు భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని భువనగిరి-నమ్మాత్‌పల్లి (వయా టేకులసోమారం) మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ భువనగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మట్ట బాలకృష్ణ గౌడ్, టేకులసోమారం గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి వినతిపత్రం అందజేశారు.వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఆర్టీసీ డీఎం గారితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎం గారు వచ్చే సోమవారం నుంచి భువనగిరి-నమ్మాత్‌పల్లి (వయా టేకులసోమారం) మార్గంలో ఆర్టీసీ బస్సు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యపై తక్షణమే స్పందించి బస్సు సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పోచంపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం

యాదాద్రి భువనగిరి జిల్లా. 14 జూలై 2026.

పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, HMDA ద్వారా భువనగిరి నియోజకవర్గానికి రూ.56 కోట్ల నిధులు తీసుకువచ్చామని, అందులో భాగంగా పోచంపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.నేతన్నల నిలయమైన పోచంపల్లిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికల అభివృద్ధి, విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన, అమృత్ పథకం కింద రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

అలాగే పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.90 కోట్ల నిధులు కేటాయించామని, చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పోచంపల్లి పెద్ద చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం

కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

- పిఆర్సి ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్

నల్గొండ టౌన్
వుదయం వార్త ప్రతినిధి జూలై 17

నల్గొండ పట్టణ కేంద్రంలో కలెక్టరేట్ వద్ద పిఆర్సి ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారంతెలంగాణ ప్రాంత జిల్లా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్ రేణిగుంట్ల రాజశేఖర్ మాట్లాడుతూ .విద్యార సమస్యల పరిష్కారం లో చొరవ చూపకపోతే ఆగస్టు 1 రోజు రాష్ట్ర మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో TPUS రాష్ట్ర బాధ్యులు ఇరుగు శ్రీరామ్,విజయ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి,జిల్లా,వివిధ మండల బా ధ్యులతో పాటుగా ధర్నా కార్యక్రమానికి మద్దతుగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర,జిల్లా బాధ్యులు బిక్షపతి,గణేష్,రామకృష్ణ రెడ్డి,2003 DSC పాత పెన్షన్ పోరాట సమితి బాధ్యులు నూనెముంతల లక్ష్మీ నారాయణ,దండేపల్లి లక్ష్మి నారాయణ, బి సి టి యు సంఘ బాధ్యులు కొన్నె శంకర్ గౌడ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి: ఆర్డీవో శ్రీదేవి

- తహసీల్దార్లతో చండూరు ఆర్‌డీఓ సమీక్ష సమావేశం

చండూరు, జూలై 14 (వుదయం):

డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రెవెన్యూ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని చండూరు ఆర్‌డీఓ శ్రీదేవి తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం ఆమె డివిజన్ పరిధిలోని తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ , భూభారతి పథకాల కింద మే, జూన్ 2026 వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు సదాబైనామా ఈకేవైసీ ప్రక్రియ, IIIX బీ సర్టిఫికెట్ల పంపిణీ, మీ సేవ ద్వారా వచ్చిన సర్టిఫికెట్ల పెండింగ్ అంశాలపై క్షేత్రస్థాయి వారీగా నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రెవెన్యూ సేవలను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని తహసీల్దార్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని చండూరు ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,మునుగోడు ఎమ్మార్వో నరేష్, గట్టుప్పల్ ఎమ్మార్వో రాములు, మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 23న 'ఛలో హైదరాబాద్'

సూర్యాపేట, జూలై 15: వుదయం ప్రతినిధి

"సీపీఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి"* అని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జనజాగరణ యాత్ర ను విజయవంతంగా నిర్వహించారు.33 జిల్లాల్లో జనజాగరణ యాత్రఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 11న ప్రారంభమైన జనజాగరణ యాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో కొనసాగుతోందని తెలిపారు. 207 జాయింట్ యాక్షన్ కమిటీ సంఘాలు, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల మద్దతుతో ఈ యాత్ర సాగుతోందన్నారు.ప్రభుత్వానికి విజ్ఞప్తికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హిమాచల్ ప్రదేశ్‌లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించినట్లే, తెలంగాణలో కూడా వెంటనే అమలు చేయాలి అని కోరారు. "ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా పాత పెన్షన్ అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు.సీపీఎస్ ఉద్యోగుల దుస్థితి రాష్ట్రంలో సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"30 ఏళ్ల సేవ తర్వాత కూడా సీపీఎస్ ఉద్యోగులకు రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు మాత్రమే పెన్షన్ వస్తోంది. ఇప్పటికే పదవీ విరమణ పొందిన సుమారు 2,000 మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్నారు" అన్నారు.రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ కింద ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.డీఏ బకాయిలపై ఆగ్రహండీఏ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందలేదు అని ఆరోపించారు. ఉద్యోగుల బకాయిల చెల్లింపుల్లో సీపీఎస్ ఉద్యోగుల బకాయిలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి అని కోరారు.సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ్యులకు వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు ."ఆగస్టు 23 ఛలో హైదరాబాద్"ఆగస్టు 23న హైదరాబాద్ లో నిర్వహించే "ఛలో హైదరాబాద్" కార్యక్రమ పోస్టర్ ను విష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గుయ్యాని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శి నారాయణదాసు సతీష్ కుమార్, మామిడి సురేందర్, చిట్యాల సతీష్, సురభి శేఖర్, వీరారెడ్డి, షఫీ, మౌనిష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, టి యు టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి అరవిందు, ప్రధాన కార్యదర్శి కిషన్ ప్రసాద్, బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, దండుగుల మల్లయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ఫారాల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి'

చిలుకూరు
జులై 14 :(వుదయం)

మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాలను వెంటనే ఆన్లైన్ చేయాలని తహశీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు సరైన వివరాలతో ఫారాలు నింపి బీఎల్వోలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో, కార్యదర్శి షరీఫ్ దిన్, బీఎల్వోలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

నల్గొండ జిల్లాలో "వికసిత్ భారత్ జి రామ్ జ

" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం పట్ల కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ లాల్ చంద్ మా జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. మంగళవారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీ లాల్ చంద్ మా, అండర్ సెక్రెటరీ రాజీవ్ రాణా, అసిస్టెంట్ డైరెక్టర్ నీతూ లతో కూడిన ముగ్గురు సభ్యుల బృందం నల్గొండ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి "వికసిత్ భారత్ జిరాంజీ" పథకంగా మారిన తర్వాత పథకం అమలులో ఇబ్బందులు, సాంకేతిక సమస్యలను అధ్యయనం చేసే నిమిత్తం జిల్లాకు వచ్చింది. ముందుగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను ఈ బృందం కలిసి ఉపాధి హామీ పథకం నుండి వికసిత్ భారత్ జీరాంజి పథకంగా మార్పు చెందిన తర్వాత దేశ వ్యాప్తంగా ఆయా జిల్లాలలో పథకం అమలుపై ముఖ్యంగా ప్రత్యేకించి ట్రాన్స్మిషన్ సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తున్నట్లు తెలిపింది. అనంతరం వికసిత్ భారత్ జి రామ్ జి పథకంపై జిల్లా, మండల,జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా "వికసిత్ భారత్ జీరాంజి" పథకాన్ని బాగా అమలు చేస్తున్నారని అన్నారు. వికసిత్ భారత్ జీ రాంజీ పథకం కింద కూలీలు ఒకరోజు కూడా పని లేకుండా , వేతనం లేకుండా ఉండకూడదన్నదే కేంద్ర ప్రభుత్వ అభిమతమని, అడిగిన వారందరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ జిరాంజి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంతో పోలిస్తే జీ రామ్ జి లో పని దినాలను 100 నుండి 125 కు పెంచడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో కొత్తగా వచ్చిన వికసిథ్ భారత్ జీరాంజీ పథకం పై అందరికీ అర్థమయ్యే విధంగా కళాజాత బృందాల ద్వారా,ఇతర మార్గాల ద్వారా ప్రచార సామాగ్రి ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని, అంతేకాక వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం పట్ల కూడా ఆయన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవోలు, ఏపీవోలతో వికసిత్ భారత్ జీ రామ్ జి పథకం అమలుపై అభిప్రాయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వికసిత్ భారత్ జి రాంజీ పథకంపై సర్పంచ్ మొదలుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి వరకు అందరికీ అవగాహన కల్పించడం జరిగిందని, కళాజాత ద్వారా ప్రత్యేక ప్రచార రతాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజలకు జి రాంజీ పథకంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు .ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావం వల్ల పని లేక కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో వికసిత్ భారత్ జీ రామ్ జి పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వర్షపాతం తక్కువగా ఉన్న ప్రదేశాలలో కూలీలను ప్రోత్సహించేందుకు ఈ పథకం బాగా ఉపయోగపడుతుందన్నారు. వికసిత్ భారత్ పథకం స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ మురళి రాష్ట్ర,జిల్లా గణాంకాలను కేంద్ర బృందం ముందు ఉంచారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీడీవోలు, ఏపీ ఓ లు మాట్లాడుతూ జి రాంజీ పథకంలో పని దినాలు పెంచడం, అలాగే ఎక్కువ పనులను చేర్చడం పట్ల కూలీలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అయితే స్థానికంగా నిర్మాణ పనులను జిరాంజీ పథకంలో చేర్చాలని, హార్టికల్చర్, బావులు తదితర పనులు చేపట్టేందుకు ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల సీలింగ్ నిబంధన తొలగించాలని, జిరాంజీ పథకం కింద మొదటి బిల్లు చెల్లించిన తర్వాతే రెండవ బిల్లు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున బిల్లుల చెల్లింపులు ఆలస్యాన్ని నివారించేలా సాఫ్ట్వేర్ రూపొందించాలని, కూరగాయల పందిళ్ళు వేసుకునేందుకు జి రాంజీ పథకం కింద అవకాశం కల్పించాలని, అంగన్వాడీ భవనాల మరమ్మతులు చేపట్టేందుకు జిరాంజీ పథకం కింద అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాక వికలాంగులకు ఎక్కువ పని దినాలు ఇవ్వాలని, సామూహికంగా కూలీలు పని చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ శేషు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి డి ,డిఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్ ,పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్ ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వికసిథ్ భారత్ జి రామ్ జి పై రూపొందించిన గోడ పత్రికలను వీరావిష్కరించారు .

శాంతిభద్రతల పరిరక్షణలో వ్యూహాత్మక నైపుణ్యం అవసరం...

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- సివిల్ ఆర్మ్డ్ రిజర్వ్ క్యూఆర్‌టీ బలగాలకు మాబ్ ఆపరేషన్ డ్రిల్'పై శిక్షణ...

జగిత్యాల
జులై 14 (వుదయం ప్రతినిధి)

శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించడం అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలు సమన్వయంతో వేగంగా స్పందించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో సివిల్ పోలీసు ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూ ఆర్ టి) సిబ్బందికి మాబ్ ఆపరేషన్ డ్రిల్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు అల్లర్లు నిరసనలు సామూహిక ఘర్షణలు వంటి సందర్భాల్లో పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా సంయమనంతో వ్యూహాత్మకంగా వ్యవహరించే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు పోలీసు ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి తగిన వ్యూహంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినప్పుడు సంయమనంతో వ్యవహరిస్తూనే చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని పేర్కొన్నారు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని భవిష్యత్తులో కూడా తరచూ ఇలాంటి శిక్షణలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి ప్రత్యక్ష అవగాహన కల్పించారు లాఠీ డ్రిల్ అండ్ ఫైరింగ్ గుంపులుగా చేరి అల్లర్లు సృష్టించే వారిని చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేసే విధానం గ్యాస్ గన్ పేల్చే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు అల్లరి మూకలు ఆకస్మికంగా దాడికి దిగినప్పుడు స్వీయ రక్షణ పాటిస్తూనే వారిని ఎలా నిలువరించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు సైదులు ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్ కరుణాకర్ రాజకుమార్ లక్ష్మీనారాయణ ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

రామాపురం లో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

- సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్.

చిలుకూరు
జులై 14 :(వుదయం)

మండలం లోని రామాపురం గ్రామ పంచాయతి నందు బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డిబిసిఎస్) వారి సహకారంతో శ్రీ లక్ష్మి సొసైటి కోదాడ ఆధ్వర్యంలోలక్ష్మి కంటి హాస్పిటల్ వారిచేఉచిత కంటి పరీక్షలు చేయబడునని.ఈ శిబిరంలో కంటిలో శుక్లములు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడును.ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించు కోగలరని,ఆపరేషన్లకి వచ్చేవారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొనిరాగలరని రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, తెలిపారు.

బీసీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ...

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ యం

జగిత్యాల
జులై 14 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల లో గల బిసి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ జనరల్ మీటింగ్ అనంతరం బీసీ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సందర్శించి అందులోని వంటశాల స్టోర్ రూమ్ లను పరిశీలించారు విద్యార్థుల భోజన సదుపాయాల నాణ్యత గురించి అడిగి తెలుసుకునీ ప్రతిరోజు అందజేసే బూస్టర్ మేను ను పరిశీలించి వాటి నాణ్యత కేటాయింపు గురించి చర్చించడం జరిగింది అనంతరం విద్యార్థులతో పాటు సహా పంక్తిలో కూర్చుని భోజనం చేశారు అలాగే విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు అలాగే మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు కళాశాల భవనం గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగింది విద్యార్థుల ఆరోగ్యం పై కూడా సంబంధిత కళాశాల హెల్త్ సూపర్వైజర్ తో మాట్లాడి ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవసిందిగా సూచించారు విద్యార్థులకు ముఖ్యమంత్రి 40శాతం డైట్ చార్జెస్ పెంచడం జరిగిందని అలాగే రాష్ట్రంలోని స్కూల్ పిల్లలు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని కల్పించినందుకు గాను విద్యార్థుల తరపున ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు దీనికిగాను విద్యార్థులు సంతోషంతో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ సాయి కిరణ్ కో ఆప్షన్ మెంబర్స్ కౌన్సిలర్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి జయరాజ్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

- హైమాస్ లైట్ ల ప్రారంభం...
తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో 22 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ రామకృష్ణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి తో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం 7 లక్షల 50 వేల రూపాయలతో నిధులతో ఏర్పాటు చేసిన 5 హైమాస్ లైట్లను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో రోడ్డు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో స్థానిక సర్పంచ్ రామకృష్ణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డిలతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు స్థానిక సర్పంచ్ రామకృష్ణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ఏబీవీపీ డిమాండ్

చండూరు,
జూలై 14(వుదయం)

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ భిక్ష కాదని, విద్యార్థుల హక్కని పేర్కొంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం చండూరులో కళాశాల బంద్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పెండ్యాల సాయి, భూతరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి...

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నేతలు...

కోరుట్ల
జులై 14 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు రైతులను ఉద్దేశించి హింసను ప్రేరేపించేలా ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయనపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సంబంధిత సెక్షన్ల కింద వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కోరుట్ల మెట్‌పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తులు ప్రజలకు ఆదర్శంగా ఉండేలా బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఉందన్నారు హింసను ప్రేరేపించేలా లేదా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు ఇటువంటి వ్యాఖ్యల వల్ల సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు కాబట్టి ఈ అంశాన్ని పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సంబంధిత నిబంధనల ప్రకారం తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు

నమస్తే డే... సఫాయి కార్మికులకు పిపి కిట్ల పంపిణీ...

కోరుట్ల
జులై 14 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం నమస్తే డే కార్యక్రమం చేపట్టారు పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల భద్రత గౌరవమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని ఇందులో భాగంగా కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను పిపి కిట్స్ లను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు స్థానిక వార్డు ప్రతినిధులు హాజరై కార్మికులకు స్వయంగా రక్షణ కిట్లను పంపిణీ చేశారు అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర లు మాట్లాడుతూ స్వచ్ఛ కోరుట్ల నిర్మాణంలో అహర్నిశలు శ్రమిస్తున్న సఫాయి కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు కార్మికులకు సమాజంలో సముచిత గౌరవం భద్రత కల్పించడమే నమస్తే డే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు

పేద మధ్య తరగతి ప్రజలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి...

- అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది...

- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)

పేద మధ్యతరగతి ప్రజల కొండగా ముఖ్య మంత్రి సహాయనిది నిలుస్తోందని అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన 9 లక్షల 54 వేల 500 రూపాయల విలువ గల 23 చెక్కులను కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 54 వేల 500 రూపాయల విలువగల 23 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇప్పటివరకు సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయల విలగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చు నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల

జులై 14 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రమైన ఆరోగ్యమైన పట్టణంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా 6.13 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ఆమోదం తెలిపింది జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన జూలై-2026 మాసానికి సంబంధించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సులకు దేశ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు పాలకవర్గ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ పార్టీలకు అతీతంగా సమిష్టిగా పని చేస్తూ జగిత్యాలను పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అలాగే జగిత్యాల పట్టణాన్ని ఆనుకుని ఉన్న చెరువులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు అమృత్ పథకం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని సంబంధిత కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు అదేవిధంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు 6 కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జగిత్యాల పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సహకారంతో ఈ నిధులను త్వరితగతిన మంజూరు చేయించి పట్టణంలో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు చైర్పర్సన్ ఇటీవల మున్సిపల్ కమిషనర్ పేరుతో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ఫోర్జరీ ఆధారిత రిజిస్ట్రేషన్ అంశంపై మాట్లాడుతూ ఈ ఘటనను పాలకవర్గం పూర్తిగా ఖండిస్తోందని తెలిపారు విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఈ కేసు దర్యాప్తులో మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు ఈ వ్యవహారంలో మాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ తప్పుడు ప్రచారాలను ఖండించారు దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులు నూతన హౌసింగ్ కాలనీలలో రోడ్లపై గుంతలు పూడ్చడం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జేసీబీల ద్వారా డ్రైన్లు కాలువలను శుభ్రపరచడం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను పూర్తి స్థాయిలో ప్రజల వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది అనంతరం జాతీయ జల మిషన్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ సభ్యులందరూ జల ప్రతిజ్ఞ చేశారు ప్రతి నీటిని ఒడిసి పట్టి రాష్ట్రంలోనే జగిత్యాలను ఇంకుడు గుంతల నిర్మాణంలో జగిత్యాలను అగ్రగామిగా నిలుపుదామని కమిషనర్ వార్డు సభ్యులందరూ సహకరించాలని కోరారు వార్డు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో కమిషనర్ సత్య ప్రణవ్ మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి...

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత

జగిత్యాల

జులై 14 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ సర్) ప్రక్రియ అమలును మంగళవారం రాయికల్ పట్టణంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు సర్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కదరఖాస్తుదారులకు తగిన సహాయం అందించాలని సూచించారు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న రెవెన్యూ అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు ఈ తనిఖీలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున ఎన్నికల విభాగం బిఎల్ఓ లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

క్యాచ్ ది రైన్ డ్రైడే అవగాహన ర్యాలీ...

- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

- మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర

కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పురపాలక సంఘంలో క్యాచ్ ది రైన్ డ్రై డే అవగాహన ర్యాలీ మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ కమిషనర్ బి రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు పట్టణ ప్రజలలో నీటి పొదుపు పరిశుభ్రతపై చైతన్యం తెచ్చేందుకు కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ 3.0 లో భాగంగా క్యాచ్ ది రైన్ (వాన నీటిని ఒడిసి పట్టుకుందాం) మరియు దోమల నివారణే ధ్యేయంగా ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలపై పట్టణంలో ఈ ప్రచార కార్యక్రమం చేపట్టారు ఈ ర్యాలీలో కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర వైస్ చైర్పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ ముఖ్య అతిథులుగా వారితో పాటు పట్టణ పలు వార్డ్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు స్థానిక పట్టణ ప్రముఖులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ ర్యాలీని కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత జెండా ఊపి ప్రారంభించారు పట్టణంలోని ముఖ్య వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పరిశుభ్రత జల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత కమిషనర్ వి రాఘవేంద్ర లు మాట్లాడుతూ వర్షపు నీటిని వృధా చేయకుండా భూగర్భ జలాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఇందులో భాగంగా పట్టణంలోని ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని వారు కోరారు ముఖ్యంగా నూతనంగా నిర్మించుకునే భవనాలకు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే మన చుట్టు పక్కల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ప్రతిరోజు డ్రై డే పాటిస్తూ దోమల ఉత్పత్తిని అరికట్టాలని పిలుపునిచ్చారు పురపాలక సంఘం చేపడుతున్న ఈ స్వచ్ఛత జల సంరక్షణ ఉద్యమంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని కోరుట్లను ఆదర్శవంతమైన ఆరోగ్యకరమైన పట్టణంగా మార్చడానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డిఈ ఆర్ఓ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు అకౌంటెంట్ ఆఫీసర్లు వార్డ్ ఆఫీసర్లు జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన...



- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

- మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర

కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ 13 వ వార్డు 8వ వార్డులలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మంగళవారం మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లతో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యేవిధంగా బూతు స్థాయి నాయకులు బిఎల్ఓ లకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు ఎనిమినేషన్ ఫారాలు 100 శాతం డిజిటలైజేషన్ అయ్యేలా ఆయా వార్డుల బూతు స్థాయి నాయకులు చూసుకోవాలని అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు ప్రజలకు ఏ అనుమానాలు ఇబ్బందులు ఎదురైనా బూతు స్థాయి నాయకుల వద్దకు వెళ్తే పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కమిషనర్ వి రాఘవేంద్ర 8వ వార్డు కౌన్సిలర్ తోట గంగాధర్ నాయకులు దాసరి రాజశేఖర్ ఆయా వార్డుల బిఎల్ఓ బిఎల్ఏలు వాడు ఆఫీసర్లు ఆయాలు ఆశా వర్కర్లు ఆయా వార్డుల వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నేర నియంత్రణ శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి...





- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్

- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు సిబ్బందికి ప్రశంశ పత్రాలు ప్రోత్సాహకాలు...

జగిత్యాల

జులై 14 (వుదయం ప్రతినిధి)

సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు.సిబ్బంది పని చేయాలని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు సీఐలు ఎస్ఐలు ప్రత్యేక విభాగాల అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి వాటి దర్యాప్తు పురోగతి పెండింగ్ కేసులు చార్జ్‌షీట్లు నేర నియంత్రణ చర్యలు శాంతిభద్రతల నిర్వహణ ట్రాఫిక్ అమలు సైబర్ నేరాలు మహిళలు చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో దోష నిరూపణ రేటును (కన్విక్షన్ రేట్) పెంచేలా కృషి చేయాలన్నారు మహిళా భద్రత మత్తుపదార్థాల నివారణ చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పని చేయాలని సూచించారు నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు ముఖ్యంగా పోక్సో గ్రేవ్ నాన్‌గ్రేవ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు విద్యా సంస్థలు యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు భూవివాదాలు పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు ఈ సందర్భంగా విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు సిబ్బందికి ప్రశంశ పత్రాలు ప్రోత్సాహకాలు అందజేశారు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గణేష్ దుర్గ దసరా బతుకమ్మ పండగలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సమావేశంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్ రామ్ నరసింహ రెడ్డి కరుణాకర్ రాజకుమార్ లక్ష్మీనారాయణ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వేణు సైదులు ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

విజయవంతమైన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ...

- అన్నపూర్ణ అమ్మవారి అనంత కృప...

కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)



తేది 14 7 2026 మంగళవారం నిర్వహించిన అన్నపూర్ణ అమ్మవారి అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సేవాభావంతో నిర్వహించడం జరిగింది ఇందులో సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి అన్నపూర్ణ మాత కృపకు పాత్రులయ్యారు ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరూ తృప్తిగా భోజనం చేసి ఆనందంగా వెళ్లడం మా సేవకు దక్కిన గొప్ప దైవానుగ్రహం అని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా శ్రీ సంకల్ప విఘ్నేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అన్నపూర్ణ మాత పూజ అనంతరం గోపూజను ఆలయ ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ వైదికంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్లు తోట గంగాధర్ దాసరి సునీత రాజ శేఖర్ రెంజర్ల కల్యాణి దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త సురేష్ కోటగిరి చంద్రపాల్ లు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు ప్రత్యేక విశేషం...ప్రతి నెల అమావాస్య రోజున పితృదేవతల ఆశీస్సులు పొందాలనే పవిత్ర సంకల్పంతో ఈ అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం కోరుట్ల పట్టణంలో నిరంతరం నిర్వహించబడుతోంది ఈ మహత్తర సేవ పూర్తిగా ప్రతి నెల కేవలం 200 రూపాయల విరాళం అందిస్తున్న అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవా గ్రూప్ సభ్యుల సహకారంతోనే కొనసాగుతోందని చిన్నచిన్న విరాళాలు కలిసినప్పుడు వేలాది మంది ఆకలి తీర్చే మహాదానంగా మారుతున్నాయన్నారు ప్రతి సభ్యుడు ఈ సేవా యజ్ఞంలో ఒక యజ్ఞకర్తే పితృదేవతలను స్మరిస్తూ చేసిన అన్నదానం ఆకలితో ఉన్నవారికి అందించిన ప్రతి ముద్ద అన్నం మన జీవితాలకు దైవకృప పితృఆశీర్వాదం సుఖశాంతులను ప్రసాదిస్తుందనే విశ్వాసంతో ఈ సేవ నిరంతరం కొనసాగుతోందన్నారు ఈ మహత్తర సేవా యజ్ఞంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్ కోశాధికారి మంచాల రమేష్ సభ్యులు పల్లెర్ల మహేందర్ కట్కం రంజిత్ సాడిగే మహేష్ మంచాల రాజలింగం శ్రీపతి రమేష్ కంఠం సదాశివ అందె శివ ప్రసాద్ తో పాటు అనేక మంది సేవా తత్పరులు మహిళలు యువత పట్టణ ప్రముఖులు సేవాభావంతో పాల్గొన్నారు

అర్హులైన ప్రతి ఓటరు సర్ కార్యక్రమంలో వివరాలు అందజేయాలి...



- ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి

కోరుట్ల

జులై 14 (వుదయం ప్రతినిధి)

అర్హులైన ప్రతి ఓటరు సర్ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలు ఈనెల 24 వరకు సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి అన్నారు మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సదానందచారీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమానికి ఈనెల 24 తుది గడువుగా నిర్ణయించారని ఈలోగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్థానిక బిఎల్ఓ లకు nఅందజేయాలని కోరారు ఇందుకు పార్టీ శ్రేణులు ముందుండి ఓటరు లకు తగిన విధంగా సహాయ పడాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు రాజారెడ్డి నిమ్మల రాజేశం ఇంద్రాల పవన్ కిషన్ లక్ష్మణ్ దురిశెట్టి బ్రహ్మయ్య శ్రీనివాస్ ప్రకాష్ నరేంద్ర సురేష్ సంతోష్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

*** రూ. 50 లక్షల విలువైన 352 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత**

వరంగల్ క్రైం,

జులై 14 (వుదయం ప్రతినిధి)

: బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కిట్స్ (KITS) కళాశాల ప్రాంగణంలో కమిషనరేట్ పరిధిలోని అధికారులతో సీపీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్ కేసులు, శాంతిభద్రతలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిర్వహణపై ఆమె సమగ్ర సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా సీపీ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.త్వరితగతిన దర్యాప్తు, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి, నిందితుల అరెస్టుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. చోరీ సొత్తును చట్టపరమైన ప్రక్రియ అనంతరం త్వరగా బాధితులకు అందించాలి.మాదకద్రవ్యాల నియంత్రణ, పాఠశాలల పరిసరాల్లో గుట్కా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, పూర్తిగా అరికట్టాలి.సత్వర స్పందన, ప్రజల నుంచి వచ్చే ప్రతి పిటిషన్‌ను నమోదు చేసి, గడువులోగా విచారణ ముగించాలి. 'డయల్ 100' ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.చట్టబద్ధమైన చర్యలు: భూ వివాదాల కేసుల్లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP) పాటించాలి. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా ఉంచి, అవసరమైన చోట రౌడీ షీట్లు తెరవాలి. 352 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న, చోరీకి గురైన సుమారు రూ. 50 లక్షల విలువైన 352 మొబైల్ ఫోన్లను 'సీఈఐఆర్' (CEIR) పోర్టల్ ద్వారా ఐటీ సెల్ బృందం రికవరీ చేసింది. వీటిని మంగళవారం సీపీ ఎన్. శ్వేత చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు. మొబైల్స్ రికవరీ

ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, ధారా కవిత, రాజమహేంద్రనాయక్, కిషోర్ సింగ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

డిఈఐ ఈడి స్పాట్

పర్వతగిరి మండల అధికారులు ఎస్ఐఆర్ 'ప్రక్రియపై అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు:



- 'వరంగల్ ఆర్డీవో సుమ హెచ్చరిక

పర్వతగిరి,
జులై 14 (వుదయం ప్రతినిధి) :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్' (యస్ ఐ ఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ ఆర్డీవో (రెవెన్యూ డివిజనల్ అధికారిణి) సుమ మండల అధికారులకు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు అని మండల అధికారులు ప్రతి రోజు ప్రతి రోజు ప్రతి గ్రామంలో బిఎల్ఒ లతో ఎస్ ఐ ఆర్ సక్రమంగా పూర్తి చేయని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్నారం షరిఫ్,అన్నారం పెద్ద తండా,కోంకపాక గ్రామాల్లో నిర్వహిస్తున్న 'సర్' డేటా డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ టీ.వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్‌లతో కలిసి రికార్డులను, ఓటరు నమోదు మార్పులు చేర్పులు తోలగింపు సర్వే పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సుమ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలతో పోలిస్తే పర్వతగిరి మండలంలో ఎన్యూమరేషన్ ప్రక్రియ అత్యంత నత్తనడకన సాగడంపై తీవ్ర అసంతృప్తి గ్రామ స్థాయి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మందగించడంపై అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓటర్లు ఫారాలను నింపి అందజేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారాల్లో పేర్లు ఇతర వివరాలు నమోదు చేయడంలో బీవోలు, బిఎల్ఎలు ఓటర్లకు సహకరించాలని సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవోలు ప్రతిరోజూ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, సిబ్బందిని సమన్వయం చేసుకొని పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హరిత,ఎపియం రాజిర్,కార్యదర్శి రఘు,స్థానిక ఉప సర్పంచ్ అనిత,బిఎల్వోలు,బిఎల్ఎలు మేడిశెట్టి కరుణాకర్, స్వప్న, అనిత, నర్మద,కందికట్ల అనిల్, బోట్ల మధు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగం కాలానుగుణ అవసరం: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ,
జూలై 14 (వుదయం జిల్లా ప్రతినిధి)

: ప్రభుత్వ పరిపాలనలో కృత్రిమ మేధస్సు (AI) వినియోగం ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన, నాణ్యమైన సేవలు అందించవచ్చని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో టీఫైబర్ సహకారంతో ప్రభుత్వ అధికారులకు నిర్వహించిన "పరిపాలన సామర్థ్య పెంపునకు కృత్రిమ మేధస్సు (AI)" ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ఏఐ మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని, అధికారుల సామర్థ్యాన్ని పెంచి, సమయాన్ని ఆదా చేసే ఒక అద్భుతమైన సహాయక సాధనమని స్పష్టం చేశారు. ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్ట్రీట్ వెండర్స్ జోన్ డీపీఆర్ (DPR)ను ఏఐ సాధనాల సాయంతో కొద్ది గంటల్లోనే ఉచితంగా రూపొందించి, ప్రభుత్వ నిధులను ఆదా చేసిన ఉదాహరణను ఆమె గుర్తుచేశారు.

ఈ శిక్షణలో భాగంగా చాట్‌జీపీటీ, గూగుల్ నోట్‌బుక్ ఎల్ఎమ్, క్లాడ్ వంటి 15 అధునాతన ఏఐ సాధనాల ద్వారా లేఖల తయారీ, పత్రాల సంక్షిప్తీకరణ, తెలుగు అనువాదాలు, డేటా విశ్లేషణ, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ల రూపకల్పనపై అధికారులకు ప్రత్యక్ష ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.రవి, డీఆర్వో శ్రీనివాస్, టీఫైబర్ శిక్షకులు వాసుదేవన్ నటరాజన్, ధీరజ్ , వివిధ శాఖలకు చెందిన దాదాపు 250 మంది అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ నమోదులో కాంగ్రెస్ అధ్యక్షురాలు

పర్వతగిరి ,
జులై 14 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం చౌటపల్లి, కొంకపాక, గోపనపల్లి అనంతారం గ్రామలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో స్థానికా సర్పంచ్లు వేంకటేశ్వర రావు,విజయ అశోక్ గార్లతొ కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి. ఈ సందర్భంగా మాట్లాడుతూఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తు, ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఎ లను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చుడలాని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం అని,సర్పంచ్లకు, గ్రామ అధ్యక్షులకు, పార్టీ బీఎల్ఎ లకు సూచించారు.ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు వేంకటేశ్వర రావు మొదటి సారి గ్రామానికీ వచ్చిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రిని శాలువాతో సత్కరిచి శుభకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి బోట్ల మహేంద్ర,అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు,పార్టీ బి ఎల్ ఎ లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్ కోసం ఐనవోలు సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్ కీలక నిర్ణయం

•నేటి నుండి ఐనవోలు గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తి నిషేధం

•అక్రమ మద్యం విక్రయిస్తే 10 వేల జరిమానా, ఇతర కఠిన చర్యలు: సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్

ఐనవోలు ,
జులై 14 (వుదయం ప్రతినిధి):

హన్మకొండ జిల్లా ఐనవోలు గ్రామంలో శాంతి భద్రతలు కాపాడడం, యువతను చెడు అలవాట్ల నుండి కాపాడడం, ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఐనవోలు గ్రామ పంచాయతీ పాలక మండలి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.నేటి బుధవారం నుండి గ్రామ పరిధిలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొంత కాలంగా బెల్ట్ షాపుల వల్ల గ్రామ యువత మద్యానికి బానిస అవుతుందని, దీని వల్ల కుటుంబాలలో గొడవలు,ఆర్థిక ఇబ్బందులు,సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు అందరి విజ్ఞప్తి మేరకు గ్రామ పంచాయతీ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.గ్రామ పంచాయతీ తీసుకున్న కీలక నిర్ణయాలు: జూలై 14వ తేదీ రాత్రి 12 గంటల వరకు బెల్ట్ షాపులు నిర్వహించే వారు తమ వద్ద ఉన్న స్టాక్ ను పూర్తి చేయాలి.నేటి నుండి గ్రామ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే పట్టుకున్న వెంటనే 10 వేల రూపాయల జరిమానా విధిస్తారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి రేషన్ కార్డు రద్దు,ఇంటి కరెంటు కట్, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గ్రామంలో ఎవరైనా అక్రమ మద్యం విక్రయాల గురించి తెలిస్తే వెంటనే గ్రామ పంచాయతీకి లేదా సర్పంచ్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.మన గ్రామాన్ని మద్యం రహిత,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.ఈ నిర్ణయం అమలులో ప్రతి ఒక్కరూ సహకరించాలి.యువత చదువుకొని,మంచి ఉద్యోగాలు చేసి గ్రామానికి పేరు తేవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.

పిఆర్సి ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- తపస్ జిల్లా ధర్నాలో జిల్లా శాఖ అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్.

పెద్దపల్లి
జులై 14 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని బస్టాండ్ ధర్నా సెంటర్ లో నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం,PRC, 6 DA లు,పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సమస్యల న్యాయ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఉంది.పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకుని, 51/% ఫిట్మెంట్ ప్రకటన చేయాలి. ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ ల కు సంబందించి ఈ కుబెర్ లో పేరుకు పోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి. భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలి.6 డిఏల ప్రకటన విషయంలో గాని కదలిక లేదు. ఒక్కొక్క ఉద్యోగి ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. డిఎలు వెంటనే ప్రకటించాలి.పెన్షనర్స్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి.కేజీబీవీ, SSA మహిళా ఉపాధ్యాయుల,సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, MTS ను అమలు చేయాలి.మోడల్ స్కూల్ 010 పద్దు విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలి ప్రభుత్వం తీసుకొచ్చిన 190 జీవో అమలు మిగతా డిపార్ట్మెంట్ పూర్తి చేసిన విద్యాశాఖ ఇంకా కూడా పెండింగ్లో పెట్టింది. అప్పీల్ చేసుకున్న అందరికి ఉత్తర్వులు ఇవ్వాలి ముఖ్య మంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ వారికి OPSఅమలు చేయాలి.సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ఎల్పి వెనక్కి తీసుకోవాలి.మ్యాని ఫెస్టో ఉన్నా CPS రద్దు అంశం ను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి, అందరికి పాత పెన్షన్ అమలు చేయాలి.అన్ని రకాల గురుకుల ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యలతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు 40% మార్కులు అర్హత గా నిర్ణయం చేయాలి.2008 DSC కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి.ఆర్థిక, ఆర్థికేతర విషయాలపై కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా విస్మరిస్తుంది. జూన్ రెండు నుంచి హెల్త్ కార్డులు అమలు చేస్తామని చెప్పి మే నెల శాలరీలో వాటా కోత విధించడం జరిగింది. ట్రస్ట్ ఏర్పాటు అసంబంధ్ధంగా ఉంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో ఉన్న అన్ని సంఘాలు ట్రస్ట్ లో ఉండాలి మార్గదర్శకాలు పూర్తి అయిన తర్వాతే వాటా కట్ చేయాలి.ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు కల్పన జూలై మొదటి వారం లోనే గ్రాంట్స్ రిలీజ్ చేయాలి. ఉపాధ్యాయుల వార్షిక ప్రమోషన్ ట్రాన్స్ఫర్ క్యాలెండర్ను విడుదల చేయాలి ఈ విషయాలపై సంబంధిత అధికారులకు ఎన్ని ప్రాతినిధ్యాలు చేసిన ప్రయోజనం లేదు. తమరి ద్వారా సమస్యల పరిష్కారం కు చొరవ చూపాలి సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ధర్నా కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ద్వారా ఈ సమస్యలు తెలియజేస్తున్నాము. సమస్యల పరిష్కారం లో చొరవ చూపకపోతే ఆగస్టు 1 రోజు రాష్ట్ర మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేణి జగన్, రాష్ట్ర బాధ్యులు ఎలగం కనకయ్య, జైపాల్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు విజయేంధర్ రెడ్డి ,జిల్లా మహిళా ప్రముక్ మంజులత, పెద్దపల్లి డివిజన్ ఇంచార్జు లింగం శ్రీనివాస్, రామగుండం డివిజన్ ఇంచార్జు రమేష్, జిల్లా బాధ్యులు కటకం ప్రకాష్, నరేష్ రెడ్డి,పవన్, సతీష్,శశీధర్, ఐలయ్య,జితెంధర్,సురెంధర్, సుమిత్ర,పద్మజ,వినోద, శ్రీదేవి, స్వరూప,అరుణ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనిల్ ప్రసాద్,రాజెందర్,ఆకులు శ్రీనివాస్, వీరాస్వామి, రమేష్ బాబు,లక్ష్మన్, గణేష్, రాజేష్, సతీష్ రెడ్డి,గంధం రమేష్, శ్రీనివాస్ రెడ్డి,మూల శ్రీనివాస్, గంగారెడ్డి, కిరణ్,ఉమాపతి రెడ్డి,దశరథ రెడ్డి, గోపి కృష్ణ,రవింధర్,వివిధ మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో AO గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది .

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఎస్ఐఆర్

పెద్దపల్లి
జులై 14 (వుదయం ప్రతినిధి)

పట్టణంలోని 3వ వార్డ్ ఫైర్ స్టేషన్ వద్ద గౌరవ కౌన్సిలర్ మోలుగురి కమల్ గారి TVఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్యఅతిధిగా గౌరవ మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు S I R ప్రోగ్రాంలో పాల్గొని మీయొక్క ఓటర్ నమోదు చేసుకొని BLO మరియు మున్సిపల్ సిబ్బందికి సహకరించగలని అలాగే గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారి ఆదేశాల మేరకు గౌరవ కౌన్సిలర్లు మీ యొక్క వార్డుల్లో BLO మరియు మీ యొక్క వార్డ్ ఆఫీసర్ల సహకారంతో ఈనెల 15 తేదిలోగా పూర్తి చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మోలుగురి కమల్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు సుదీర్,నవ్య,బిల్ కలెక్టర్ సమ్మయ్య,మెప్మా ఆర్పీలు శోభ,అజిత,నిర్మల,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కుల సేవయే సంఘం కర్తవ్యం

పెద్దపల్లి
జులై 14 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన మున్నూరు కాపు కుల బాంధవుడు, వైద లింగన్న కుమారుడు వైద లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. ఈ క్రమంలో స్థానిక సుభాష్ నగర్ మిత్రులు, కుల సోదరులు మరియు జిల్లా మున్నూరు కాపు సంఘం అందరూ కలిసికట్టుగా స్పందించి, వారి కుటుంబానికి రూ. 42,000ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుల బాంధవులకు సేవ చేయడమే తమ సంఘం యొక్క ముఖ్య కర్తవ్యమని స్పష్టం చేశారు. కుల సేవలో ఎవరు ఎన్ని అనుకున్నా, ఎన్ని ఆటంకాలు ఎదురైనా తాము వెనకడుగు వేయకుండా చేతనైనంత వరకు సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా చేసుకుంటూ పోతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో అందుగులపల్లెలో ఇల్లు కూలిపోయిన బాధితులకు సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ మండలంలో కుల సోదరులకు ఆపద వచ్చినా ఆ యొక్క మండల సంఘంతో కలసి కుల బంధువులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని కుల సోదరులంతా ఇదే సహాయ గుణం మరియు ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సహాయం చేసిన కుల బంధువులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య మాట్లాడుతూ వైద లక్ష్మణ్ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన కుల సోదరులు, మిత్రులు పెద్ద ఎత్తున స్పందించి కేవలం ఒక్క రోజులోనే రూ. 42,000 జమ చేయడం చాలా గొప్ప విషయమని, స్పందించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మండల నాయకులు ముందడుగు వేస్తే, జిల్లా మున్నూరు కాపు సంఘం తరపున మేము అండగా నిలబడతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైద తిరుపతి మరియు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగిళ్ళ మల్లయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు అమీరిశెట్టి రామస్వామి, ఉనుకొండ శ్రీధర్, జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్, ఉప్పు రాజ్ కుమార్, అమ్మిరి శెట్టి పూర్ణచందర్, స్వామి వివేక్ పటేల్, కొమిరిశెట్టి కనకయ్య, గండు రంగయ్య, ఉనుకొండ వైకుంఠం, సొల్లూరి రాజిరెడ్డి, వెన్నం రవీందర్, ఉనుకొండ రాజు, ఉనుకొండ భూమయ్య, దేవానంది శ్రీనివాస్, ఉప్పు రమేష్, కల్వల శ్రీనివాస్, తూముల రాజేశం, తూముల ,రవితేజ పటేల్, గండు రామ్మూర్తి, సుభాష్ నగర్ మిత్రులు మరియు కుల బంధువులు పాల్గొన్నారు.

బాధితులకు దొరికిన ఫోన్ల అప్పగింత

కరీంనగర్
జులై 14 (వుదయం ప్రతినిధి):

సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సిఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసిన సుమారు రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లను వాటి యజమానులకు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి పాల్గొని బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుంటే, ఫోన్లను గుర్తించి తిరిగి అప్పగించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు.ఈ మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు మరియు పోలీసు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.

కూరగాయల పంటలతో రైతులకు అధిక లాభాలు

- మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము

పెద్దపల్లి
జులై 14 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మండలం లోని బందంపల్లి, ఆపన్నపేట శివార్లలోని కూరాగయ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము పరిశీలించారు. ముక్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు.కూరగాయల నారు టమాట, మిర్చి, వంకాయ 100% సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు.పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్ , సంపత్ రైతులు కూరగాయల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్షే లక్ష్యం.. దర్యాప్తులో రాజీ వద్దు

-- శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశం.

రాజన్న సిరిసిల్ల,
జూలై 14 {వుదయం ప్రతినిధి} :

ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టులు, నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పాటు ఫోరెన్సిక్, డిజిటల్ సాక్ష్యాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు ఖరారవుతాయని, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను వేగంగా ఛేదించాలని ఎస్పీ అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసులు కృషి చేయాలని సూచించారు. గంజాయి, గుడుంబా, పేకాట, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి నిరంతర దాడులు నిర్వహించి వాటిని పూర్తిగా అరికట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు వేగవంతం

పెద్దపల్లి,
జూలై-14 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పంటల ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు చేసిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం దిగుబడులు ఇవ్వడం ప్రారంభించాయని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతుండటంతో ఇతర రైతుల్లో కూడా ఈ పంటపై ఆసక్తి పెరుగుతోందన్నారు. గత 45 రోజుల్లోనే సుమారు 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తయ్యాయని, రైతుల ఆసక్తి మరింత పెరిగిన నేపథ్యంలో చిన్నపాటి ప్రోత్సాహం కల్పిస్తే జిల్లాకు నిర్దేశించిన 1,100 ఎకరాల లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వచ్చే 20 రోజుల్లో కనీసం 15 ఎకరాలను ఆయిల్ పామ్ సాగుకు మార్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి క్లస్టర్‌లో ఈ నెలాఖరులోగా కనీసం 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఒకే ప్రాంతంలో 30 నుంచి 40 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరిగితే అవసరమైన బోర్‌వెల్లు, ప్రత్యేక విద్యుత్ లైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పెద్ద ఎత్తున స